క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక

తాంసి: మండలంలోని జామిడి, బండల్ నాగాపూర్ గ్రామాలకు చెందిన పలువురు శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ జామిడి, బండల్ నాగాపూర్ మాజీ సర్పంచ్‌లు కుంట కేశవ్ రెడ్డి, గంగుల వెంకన్నతో పాటు గుబిడి గ్రామానికి చెందిన పలువురికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు కొడాల సంతోష్, శ్రీధర్ రెడ్డి, దేవారెడ్డి, సుభాష్ రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

గుడిహత్నూర్: మండలంలోని లింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ఆయన వెంట మండలాధ్యక్షుడు మల్యాల కరుణాకర్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆడే శీలా, అంకతి రవీందర్, ముస్తాఫా, మాధవ్ ససానే, తొడసం దౌలత్‌రావ్, నాగ్‌నాథ్ లాందాడ్ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు ఆహ్వానం

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని బంగారుగూడ మోడల్ స్కూల్‌లో ఇంటర్ ప్రవేశాల కోసం విద్యార్థులు ఈనెల 25లోగా దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీలో 40 సీట్లు ఉన్నాయన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుల అనంతరం జిరాక్స్ కాపీలను పాఠశాలలో అందజేయాలని పేర్కొన్నారు.

ఆదర్శ కళాశాలలో..

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని బంగారుగూడ ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియేట్ 2024–25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ కోర్సులు ఉన్నాయన్నారు. ఒక్కొక్క కోర్సులో 40 చొప్పున సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈనెల 25లోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ కార్డు, టెన్త్ మెమో, బోనఫైడ్, ఇతర పత్రాలను కళాశాలలో అందించాలన్నారు.

‘బీజేపీని ఓడించండి’



మాట్లాడుతున్న జగన్ సింగ్

ఎదులాపురం: మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జగన్ సింగ్ అన్నారు. కుమరంభీమ్ భవన్‌లో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని అజ్మీర వినోద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా దేశ ప్రజలను నిలువునా దోపిడీ చేసిందన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీలిచ్చిన నరేంద్ర మోదీ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు సిడాం సాయికుమార్, కోడప సురేష్, మడవి రేణుక, వనిత, రుక్మ భాయి, లక్ష్మీ భాయి, అంజలి పాల్గొన్నారు.

సన్మానం

ఉట్నూర్‌రూరల్: ఇటీవల విద్యుత్ శాఖ జిల్లా అధికారిగా బాధ్యతలు చేపట్టిన చేపట్టిన జేఆర్ చౌహాన్‌ను మండల విద్యుత్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ.. నిరంతర విద్యుత్ సరఫరాకు అధికారులు ఎల్లవేలలా అప్రమత్తంగా ఉంటూ విద్యుత్ సరఫరా అందించాలని, సమస్యలు ఏర్పడితే తక్షణమే పరిష్కరించాలని సూచించారు. సన్మానించిన వారిలో విద్యుత్ శాఖ డీఈ సుభాశ్, ఏఈ సుభాశ్, వినయ్ రెడ్డి, బాలాజీ, వికాస్, ఏఈ రోహిదాస్ పాల్గొన్నారు.

సాలెవాడలో వైద్యశిబిరం



మాట్లాడుతున్న అడిషనల్ డీఎంహెచ్‌వో

ఉట్నూర్‌రూరల్: మండలంలోని శ్యాంపూర్ పీహెచ్‌సీ పరిధిలోని సాలెవాడ(బి) గ్రామంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని అడిషనల్ డీఎంహెచ్‌వో మనోహర్ పరిశీలించారు. ఈ సందర్భంగా 113 మంది రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిందని, పలువురికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ.. వాతావరణంలో మార్పులు రావడంతో ప్రజలు వ్యాధుల బారినపడే అవకాశం ఉందన్నారు. వైద్య సిబ్బంది ఎప్పకటిప్పుడు అప్రమత్తంగా ఉంటూ సేవలందించాలన్నారు. రోగులకు మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ఇఫ్పత్, సందీప్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శంగా నిలిచేనా?

- జిల్లాలో 24 మోడల్ పోలింగ్ కేంద్రాలు
- ఓటర్లను ఆకట్టుకునేలా మౌలిక వసతులు
- ప్రతీ కేంద్రానికి ప్రత్యేక ఇన్‌చార్జీలు



మోడల్ పోలింగ్ కేంద్రాలు (ఫైల్)

కైలాస్‌నగర్: పార్లమెంట్ ఎన్నికల్లో వందశాతం పోలింగ్ నమోదు లక్ష్యంగా జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఆదిశగా ఓటర్లను ఆకర్షించేలా మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. ఈనెల 13న జరిగే ఎన్నికల కోసం మహిళలు, దివ్యాంగులు, యువజనులతో పాటు మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. జిల్లాలో మొత్తం 24 పోలింగ్ కేంద్రాలను అన్ని మౌలిక వసతులతో ఆదర్శంగా తీర్చిదిద్దనున్నారు. ఇప్పటికే ఆయా కేంద్రాల వివరాలను సిద్ధం చేసిన అధికార యంత్రాంగం వాటిల్లో వసతులను కల్పించేందుకు ప్రత్యేక ఇన్‌చార్జిలను సైతం నియమించింది. ఆదిలాబాద్ పట్టణంతో పాటు తలమడుగు, ఇచ్చోడ మండలాలకు అత్యధిక ప్రాధాన్యత నిచ్చారు. ఈ సారైనా ఈ కేంద్రాల్లో వందశాతం పోలింగ్ జరిగి ఆదర్శంగా నిలుస్తాయా? లేదా. అనేదీ సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

మహిళా పోలింగ్ కేంద్రాలు

జిల్లా వ్యాప్తంగా మహిళ ఓటర్లు అధికంగా ఉన్నటువంటి పది పోలింగ్ కేంద్రాలను మహిళ మోడల్ పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేయనున్నారు. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గానికి ఐదు చొప్పున ఈ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ కేంద్రాల్లో తల్లులు పిల్లలకు పాలు పట్టేందుకు ప్రత్యేకంగా ఫీడింగ్ గదులను ఏర్పాటు చేయనున్నారు. చూడగానే ఆకట్టుకునేలా స్వాగత తోరణాలతో కేంద్రాలను ముస్తాబు చేయనున్నారు. ఈ కేంద్రాల్లో అధికారులందరూ మహిళలే ఉండనున్నారు.

ఆదిలాబాద్ నియోజకవర్గంలో...

మహిళా పోలింగ్ కేంద్రాలు
- ప్రభుత్వ కొలాం ఆశ్రమ పాఠశాల జగ్జీవన్ రాం చౌక్ ఆదిలాబాద్
- ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల ఆదిలాబాద్
- షాదీఖానా భుక్తాపూర్
- ప్రభుత్వ ఉన్నత పాఠశాల తిర్పెల్లి
- ప్రభుత్వ ఉర్దూ మీడియా ప్రాథమిక పాఠశాల హమీద్‌పూర

దివ్యాంగ పోలింగ్ కేంద్రం
- ఎస్ఆర్ డిజి ఉన్నత పాఠశాల టీచర్స్ కాలనీ

మోడల్ పోలింగ్ స్టేషన్లు
- ప్రభుత్వ బాలక్ మందిర్ ఉన్నత పాఠశాల ఆదిలాబాద్
- ప్రభుత్వ డైట్ కళాశాల ఓల్డ్ హౌజింగ్‌బోర్డు
- యాపల్ గూడ జడ్పీఎస్ఎస్ పాఠశాల ఆదిలాబాద్ రూరల్
- జెడ్పీఎస్ఎస్ అంకోలి, ఆదిలాబాద్ రూరల్
- జెడ్పీఎస్ఎస్ బాలికల పాఠశాల దస్నాపూర్

యువజన పోలింగ్ కేంద్రం
- ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆదిలాబాద్

దివ్యాంగుల కోసం..

దివ్యాంగ ఓటర్ల కోసం జిల్లాలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున రెండు మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ కేంద్రాల్లో దివ్యాంగులు అవస్థలు పడకుండా సులువుగా ఓటేసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. కేంద్రాలను అందంగా అలంకరించడంతో పాటు వారు స్వేచ్ఛగా వచ్చి వెళ్లేలా ర్యాంపులను నిర్మించనున్నారు. వీల్ చైర్లను అందుబాటులో ఉంచడంతో పాటు ప్రత్యేకంగా సహాయకులను ఏర్పాటు చేస్తారు.

బోథ్ నియోజకవర్గంలో ...

మహిళా పోలింగ్ కేంద్రాలు
- ప్రభుత్వ ఉన్నత పాఠశాల బోథ్
- మండల ప్రాథమిక పాఠశాల ముక్రా–కే ఇచ్చోడ
- జెడ్పీఎస్ఎస్ తేజాపూర్, నేరడిగొండ
- జెడ్పీఎస్ఎస్ పాఠశాల మన్నూర్, గుడిహత్నూర్
- జెడ్పీఎస్ఎస్ పాఠశాల ఇచ్చోడ

దివ్యాంగ మోడల్ కేంద్రం
- మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తలమడుగు

మోడల్ పోలింగ్ స్టేషన్లు
- మండల ప్రాథమిక పాఠశాల సుంకిడి, తలమడుగు
- జెడ్పీఎస్ఎస్ నేరడిగొండ
- జెడ్పీఎస్ఎస్ తోషం, గుడిహత్నూర్
- గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల లక్ష్మింపూర్, తలమడుగు
- మండల పరిషత్ పాఠశాల అడెగామ ఇచ్చోడ

యువజన పోలింగ్ కేంద్రం
- గిరిజన సంక్షేమ పాఠశాల సాత్‌నెంబర్ గాంవ్, ఇచ్చోడ

మోడల్ పోలింగ్ కేంద్రాలు..

పండగ వాతావారణాన్ని తలపించేలా మోడల్ పోలింగ్ కేంద్రాలను ఆకర్షనీయంగా తీర్చిదిద్దనున్నారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఐదు, బోథ్ నియోజకవర్గంలో నాలుగు చొప్పున మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ కేంద్రాల్లో షామియానాలను ఏర్పాటు చేయడంతో పాటు అలంకరించనున్నారు. ఓటర్లు క్యూ లైన్లలో ఇబ్బందులు పడుతూ నిలబడకుండా కూర్చునేందుకు వీలుగా చైర్లను అందుబాటులో ఉంచడంతో పాటు తాగునీటి వసతిని కల్పిస్తారు.

యూత్ మోడల్ స్టేషన్లు

యువ ఓటర్లు ఎక్కువగా ఉన్నటువంటి పోలింగ్ కేంద్రాలను యూత్ మోడల్ పోలింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దనున్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున రెండింటిని ఏర్పాటు చేయనున్నారు. యువతను ఆకట్టుకునేలా కేంద్రాలను అలంకరించడంతో పాటు తగు వసతులు కల్పించనున్నారు.

‘బీఆర్ఎస్‌పైనే రాష్ట్ర ప్రజల భరోసా’



ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ప్రేమేందర్

నార్నూర్: మండలంలోని మహాగావ్, శేకుగూడ, భీంపూర్, కొత్తపల్లి(హెచ్), నాగల్‌కొండ, తాడిహత్నూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఆదిలాబాదు ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు ఉర్వేత రూప్ దేవ్, మండలాధ్యక్షుడు మెస్రం హ న్మంత రావులు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలోనే అనేక పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. నాయకులు సయ్యద్ ఖాశీం, రాథోడ్ రమేశ్, రాథోడ్ విష్ణు, మాడవి రూపేదేవ్ పాల్గొన్నారు.

కైలాస్‌నగర్: అమలు కానీ హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తోందని మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్ ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కుకు మద్దతుగా శుక్రవారం పట్టణంలోని శాంతినగర్ కాలనీలో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మోర ఆశన్న, సంతోష్, ధరవేణి రాము, కుర్షిద్, సంతోష్, నర్సాగౌడ్, సతీష్, మున్ని బేగం పాల్గొన్నారు.

అంబలి కేంద్రం ప్రారంభం

గుడిహత్నూర్: మండల కేంద్రానికి సమీపంలోని ఉట్నూర్ రోడ్డుపై ఆదివాసీ సేనా ఆధ్వర్యంలో ఉచిత అంబలి, చలివేంద్రాన్ని ఆదివాసీ సేనా రాష్ట్ర అధ్యక్షుడు కోవ దౌలత్‌రావ్ మోకాశి, ప్రముఖ వ్యాపారవేత్త ఏలేటి అశ్విన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆదివాసీ సేనా జిల్లా అధ్యక్షుడు రాయిసిడం జంగు పటేల్, నాయకులు పెందూర్ విశ్వనాథ్, తోడసం భూమాపటేల్, సెడ్మకి భీంరావ్, రాందాస్, శత్రుఘున్ పాల్గొన్నారు.

ఆత్రం సుగుణను గెలిపించండి



ఎదులాపురం: ప్రచారం చేస్తున్న సీపీఐ నాయకులు



నార్నూర్: ప్రచారం చేస్తున్న నాయకులు

ఎదులాపురం: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని సీపీఐ నాయకులు కోరారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని పార్టీ కార్యాలయం నుంచి నేతాజీ చౌక్ వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో ప్రభుత్వాలు ఏ ఒక్కరికి న్యాయం చేయలేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మహిళా నాయకురాలు ముడుపు నళిని రెడ్డి, కుంటాల రాములు, అమీనా ఖాన్, గద్దం పొచ్చిరాం, రమేష్, గణేష్, కృష్ణవేణి పాల్గొన్నారు.

నార్నూర్: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాథోడ్ గణేష్ అన్నారు. శుక్రవారం గాదిగూడ మండలంలోని డాబా(బి), పర్సవాడ, అర్జుని, కొలమా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను ఎవరూ నమ్మవద్దన్నారు. గేడం పరుశురాం, కనక పాండురంగ్, మాడవి భారత్, మాడవి లాలాశావ్, రాంచందర్, గణేష్ పాల్గొన్నారు.

కార్పొరేట్‌లకు కొమ్ముకాస్తున్న బీజేపీ

బేల: కార్పొరేట్‌లకు బీజేపీ కొమ్ముకాస్తోందని, నిత్యవసర సరుకుల ధరలను పెంచి పేదల నడ్డి విరుస్తోందని బేల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ మినక సుధాంరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అవాల్‌పూర్ గ్రామంలో ఇంటింటా తిరుగుతూ.. కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నాక్లే రాందాస్, మండల అధ్యక్షుడు ఫైజుల్లాఖాన్, బోయర్ శంకర్, సామ రూపేష్‌రెడ్డి, నగేష్‌రెడ్డి, హైమద్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: పేద ప్రజల సమస్యలపై అవగాహన కలిగి ఉండి వాటి పరిష్కరం కోసం పోరాటం చేసే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి ఆదరించాలని కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొరంచు శ్రీకాంత్ రెడ్డి కోరారు. శుక్రవారం మావల మండలంలోని వాఘాపూర్‌లో పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ మావల మండల అధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కుదురుపాక సురేశ్, శేఖర్ రెడ్డి, కేశవ్ రెడ్డి, దామోదర్ రెడ్డి, రాజేందర్, శంకర్, వెంకటేశ్, అనిల్, ప్రశాంత్, హక్కీ, శ్రీకర్ పాల్గొన్నారు.

నేరడిగొండ: కాంగ్రెస్ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ గెలుపు.. అభివృద్ధికి మలుపు అని కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఏలేటి అశ్విన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆరెపల్లి, లింగట్ల, వాంకిడి, కిష్టాపూర్, వెంకటాపూర్, కుంటాల, పట్‌పట్‌తండా, బుగ్గారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు దౌలత్‌రావు, అనుపట్ల సంజీవ్ కుమార్, గడ్డం నరేష్ రెడ్డి, రాజు గౌడ్, ఎరడ్ల చంద్రశేఖర్, తొడసం శంకర్, హీరాసింగ్, భీంరావు, తదితరులు పాల్గొన్నారు.



పనులు చేస్తున్న స్వాధ్యాయ భక్తులు

కైలాస్‌నగర్: అక్షయ తృతీయను పురస్కరించుకొని శుక్రవారం జిల్లాలోని బంగారు దుకాణాలు, విత్తన దుకాణాలు కొనుగోలుదారులతో సందడిగా మారాయి. అక్షయ తృతీయను మంచి రోజుగా భావించిన ప్రజలు బంగారం కొనుగోలు చేసినట్లయితే తమకు మంచి జరుగుతుందని భావిస్తారు. ఇదిలా ఉండగా అన్నదాతలు ఈరోజున విత్తనాలను కొనుగోలు చేయడం ద్వారా పంటలు సమృద్ధిగా పండి తమకు కలిసి వస్తుందని భావిస్తారు. ఈ క్రమంలో పత్తి విత్తనాలను కొనుగోలు చేసేందుకు వచ్చిన రైతులతో ఆదిలాబాద్ పట్టణంలోని విత్తన దుకాణాలు కిటకిటలాడాయి.

బోథ్: సాధారణంగా అక్షయ తృతీయ రోజున ప్రజలు బంగారాన్ని కొంటారు. సంపద కలగాలని బంగారం కొనడం ఆనవాయితీ. అయితే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన రైతులు మాత్రం బంగారానికి బదులుగా విత్తనాలను కొనుగోలు చేస్తారు. తమకు బంగారం లాంటి పంట పండాలని అక్షయ తృతీయ రోజున విత్తనాలను కొంటామని రైతులు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా రైతులు భారీగా విత్తనాలు కొనుగోలు చేశారు.

తాంసి: మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న పత్తి విత్తనాల షాప్‌లో అక్షయ తృతీయ సందడి నెలకొంది. శుక్రవారం అక్షయ తృతీయ రావడంతో ఖరీఫ్ సాగు కోసం రైతులు విత్తనాలు కొనుగోలు చేశారు. అక్షయ తృతీయ రోజు విత్తనాలు కొనుగోలు చేస్తే పంటలు సుభిక్షంగా పండుతాయనే ఉద్దేశంతో విత్తనాలు కొనుగోలు చేశారు. దీంతో విత్తన షాప్‌ల్లో సందడి నెలకొంది.

- భీంపూర్ మండలంలోని అర్లి(టి) శివారులో స్వాధ్యాయ భక్తులు సామూహిక వ్యవసాయ పనులు ప్రారంభించారు. అక్షయ తృతీయ పురస్కరించుకొని పనులు చేపట్టారు. గత తొమ్మిదేళ్లుగా స్వాధ్యాయ భక్తులు శివారులోని ఎకరం భూమిలో సామూహిక వ్యవసాయాన్ని యోగేశ్వర కృషి పేరిట సాగు చేస్తున్నారు. కాగా సాగు చేసిన భూమిలో దిగుబడి వచ్చే పంటలో భూమి ఇచ్చిన భక్తుడికి 40 శాతం, మరో నలభై శాతం సంస్థానంకు, మిగిలిన డబ్బులను గ్రామంలో స్వాధ్యాయ కార్యక్రమాలకు వినియోగిస్తారు. శుక్రవారం నిర్వహించిన వ్యవసాయ పనుల్లో గ్రామస్తులంతా కలిసికట్టుగా పనులు చేపట్టారు.

అక్షయ తృతీయ సందడి



బంగారం కొనుగోలు చేస్తున్న ప్రజలు

నేటి నుంచి జొన్న కొనుగోళ్లు నిలిపివేత

ఆదిలాబాద్‌టౌన్: వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈనెల 11 నుంచి 13 తేదీ వరకు జొన్నల కొనుగోళ్లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు మార్క్‌ఫెడ్ డీఎం ప్రవీణ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి 14 తేదీ నుంచి యథావిధిగా కొనుగోళ్లు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

బోథ్: వాతావరణ మార్పులు, పార్లమెంట్ ఎన్నికలు నేపథ్యంలో నేటి నుంచి 13 తేదీ వరకు బోథ్ మార్కెట్‌యార్డు పరిధిలో జొన్న కొనుగోళ్లను నిలిపివేస్తున్నట్లు సెంటర్ ఇన్‌చార్జి స్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి 14వ తేదీన కొనుగోళ్లు ప్రారంభమవుతాయని అన్నారు.

ఘనంగా బసవేశ్వర జయంతి

బేల: మండల కేంద్రంలోని స్థానిక బసవేశ్వర చౌరస్తా వద్ద లింగ బలిజ (వీర శైవ) సంఘం ఆధ్వర్యంలో బసవేశ్వర మహారాజ్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీబసవేశ్వరుడి విగ్రహానికి పూల మాలలు వేసి, ప్రత్యేక పూజలు చేశారు. బసవేశ్వర కషాయ జెండాను వీరశైవ సమాజ పెద్ద ఉత్తంరావు ఆవిష్కరించారు. మాజీ వైఎస్ ఎంపీపీ నిపుంగే సంజయ్, వాంఖడే వామన్, గుండవార్ సంజయ్, యోగేష్, దుపాత్రే శివకుమార్, సచిన్ పాల్గొన్నారు.

కేటీఆర్‌పై దాడి బీజేపీ, కాంగ్రెస్ నాయకుల కుట్రే

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తలమడుగు: భైంసా రోడ్డు షోలో మాజీ మంత్రి కేటీఆర్‌పై చేసిన దాడిలో బీజేపీ కాంగ్రెస్ నాయకుల కుట్ర ఉందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆరోపించారు. శుక్రవారం మండలంలోని కజ్జర్ల గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గడపగడపకి వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతీ ఒక్కరికీ ఓటు అడిగే హక్కు ఉందదని, ప్రచారానికి వచ్చిన మాజీ మంత్రి కేటీఆర్‌పై దాడి సమంజసం కాదని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్, దేవరెడ్డి, జైభరత్‌రెడ్డి, మొట్టె కిరణ్ కుమార్, కేదరేశ్వర్‌రెడ్డి, అబ్దులా పాల్గొన్నారు.

ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత

నేరడిగొండ: హిందూ ధర్మ పరిరక్షణ బాధ్యత అందరిదని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వడూర్‌లో సాయిబాబా ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవిత్రమైన దేవాలయాలను దర్శించడంతో దైవకృపతో పాటు మానసికంగా చైతన్యవంతులు అవుతారన్నారు. పిల్లలు ఆలయాలను దర్శించేలా ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్‌లను శాలువాతో సత్కరించారు. కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ కూడా ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు ఎల్కూచి శ్రావణ్ కుమార్‌జోషి, పూజారి బ్రహ్మయ్యల ఆధ్వర్యంలో ప్రత్యేక హోమం, యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు.

‘ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్’



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్‌టౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకానీ హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేస్తోందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. జైనథ్ మండలంలోని మేడిగూడకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో బీజేపీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు రాజకీయ భవిష్యత్ బీజేపీలోనే ఉందన్నారు. అలాగే పట్టణంలోని రాణిసతీజి కాలనీ, మార్కెట్ ఏరియా, భుక్తాపూర్ కాలనీల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు లాలమున్న, జ్యోతిరెడ్డి, జోగు రవి, ఆకుల ప్రవీణ్, స్వప్న, కృష్ణారెడ్డి, ముకుంద్, గోపి, జ్యోతి, సరిత, సాయి పాల్గొన్నారు.

నేరడిగొండ: ప్రధాని మోదీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ మండల కన్వీనర్ సాబ్లే సంతోష్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని వడూర్, దంశతండా గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గాదె శంకర్, సరసాని మహేందర్ రెడ్డి, ఆడెపు నరేందర్, చొక్కపెల్లి రాములు, తీగల నవీన్, కొప్పుల గంగారెడ్డి, అల్లూరి కిషోర్, నవీన్, విజయ్ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

నేరడిగొండ: యువత క్రీడల్లో రాణించాలని సీనియర్ క్రీడాకారుడు, వ్యవసాయాధికారి ధరంసోత్ రాంచందర్ నాయక్ అన్నారు. ఈనెల 18 నుంచి మండలంలో నేరడిగొండ ప్రీమియర్ లీగ్ జరగనుండగా రైజింగ్ రైడర్స్ జట్టు సభ్యులకు రూ.10వేల విలువగల క్రీడా దుస్తులను శుక్రవారం పంపిణీ చేశారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ఆటలో గెలుపోటములు సహజం అన్నారు. కార్యక్రమంలో జట్టు కెప్టెన్ ఏలేటి దేవేందర్ రెడ్డి, నిర్వాహకులు జాదవ్ పవన్ కుమార్, లఖన్, అనిల్, దినేష్, యోగి, హరీష్, గణేష్, జకీ, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

పెన్‌గంగకు నైవేద్యం



పూజలు చేస్తున్న భక్తులు, రైతులు

తాంసి: భీంపూర్ మండలంలోని తాంసి(కె), అంతర్గాం, గొల్లఘాట్, వడూర్ గ్రామాల సరిహద్దు గుండా ప్రవహిస్తున్న పెన్‌గంగ నదికి భక్తులు ప్రత్యేక పూజలు చేసి, నైవేద్యం సమర్పించారు. ప్రతీఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందు రైతులు గంగానదికి పూజలు నిర్వహించడం ఆనవాయితీ. నది ఒడ్డున ప్రత్యేక వంటకాలు తయారుచేసిన నైవేద్యం సమర్పించి దీపాలను వెలిగించి తెప్పలపై వదిలారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని గంగాదేవిని వేడుకున్నారు. అనంతరం గంగానది నీటిని తీసుకెళ్లి పంట చేలలో చల్లుకున్నారు.

ఓటుహక్కు నిర్భయంగా వినియోగించుకోవాలి



ఫ్లాగ్‌మార్చ్ చేస్తున్న పోలీసులు

ఇంద్రవెల్లి: ప్రతిఒక్కరూ నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ నుంచి బుద్ధనగర్, ప్రబుద్ధనగర్, బజర్‌గల్లీ మీదుగా స్థానిక పోలీసుస్టేషన్ వరకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఉట్నూర్ సీఐ మొగిలి, ఎస్సై దుబ్బక సునీల్, తదితరులు పాల్గొన్నారు.